Rejuvenation of Major Rivers
by Forestry Interventions
(Project funded by NAEB, MoEF&CC)

# అటవీ కార్య కలాపాల జోక్యము ద్వారా గోదావరి నది పునరుజ్జీవనంపై వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక తయారీ


**అటవీ జీవవైవిధ్య సంస్థ**

(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్)

దూలపల్లి, హైదరాబాద్ – 500 100

# అటవీ కార్య కలాపాల జోక్యము ద్వారా
# గోదావరి నది పునరుజ్జీవనంపై వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక తయారీ




**అటవీ జీవవైవిధ్య సంస్థ**
(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్)
**దూలపల్లి, హైదరాబాద్ - 500 100**

# నేపథ్యం

అటవీ పెంపకం, పరీవాహక చికిత్స, నివాస రక్షణ, నేల మరియు తేమ పరిరక్షణ పనులు, నదీ తటస్థ ప్రాంతపు అటవీ పర్యావరణ పునరుద్ధరణ, బయో రెమిడియేషన్, అటవీ ఆధారిత వర్గాల మెరుగైన జీవనోపాధి, ప్రత్యామ్నాయ ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాలు మొదలైన అటవీ జోక్యపు పనుల ప్రాముఖ్యతను గుర్తించి గంగా నదీ పునరుజ్జీవనం కోసం జల వనరుల మంత్రిత్వ శాఖ (MoWR) మరియు గంగా పునరుజ్జీవన సంస్థ (RD&GR) డెహ్రాడూన్‌లోని అటవీ పరిశోధనా సంస్థకు గంగానదిని పునరుజ్జీవింపచేయడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీ పనిని అప్పగించింది. భారతీయ అటవీ పరిశోధన సంస్థ సమగ్ర విధానాన్ని అవలంబించడం ద్వారా, మార్చి 2016 నాటికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీ పనిని పూర్తి చేసింది. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నుండి చాలా ప్రశంసలను పొందినది. గంగా నది వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికకు అనుగుణంగా, భారతీయ అటవీ పరిశోధన మరియు విద్యా మండలి భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నదీ వ్యవస్థల కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీని సంభావితం చేసింది. 1. యమునా, 2. గోదావరి, 3. కృష్ణ, 4. నర్మదా, 5. మహానది, 6. కావేరి, 7. బ్రహ్మపుత్ర, 8. సట్లెజ్, 9. లూని నదుల కొరకు వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీకి అటవీ, పర్యావరణ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును ప్రధానం చేసింది.






# లక్ష్యాలు

**ప్రాజెక్ట్ యొక్క లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

1. నదీ పరీవాహక ప్రాంతం, గత నదీ నిర్వహణ మరియు చిక్కులు మరియు నేర్చుకున్న పాఠాల యొక్క ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడం మరియు అంచనా వేయటం.
2. భాగస్వాములను గుర్తించి నిమగ్నులుగా చేసి తద్వారా కల్పన, అభివృద్ధి వ్యూహాలు మరియు విధానాల కోసం ఏకాభిప్రాయాన్ని పెంచడం.
3. నదీ నిర్వహణ కార్యక్రమంలో కొనసాగుతున్న రాష్ట్రాల అటవీ కార్యకలాపాలను అంచనా వేయడం.
4. అటవీ పరీవాహక ప్రాంతాల పునరుత్పత్తి, మెరుగుదల మరియు పునరుద్ధరణకు సంభావ్యత మరియు అవకాశాలను అంచనా వేయడం.
5. నదీ తటస్థ ప్రాంతపు అడవులు మరియు సంభావ్య జీవ వడపోతల పరిస్థితులను అంచనా వేయుట
6. అనుబంధ మరియు ఇతర ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాల అవకాశాలను పరిశీలించుట.
7. ఔషధ మొక్కల సాగు, పరిరక్షణ ప్రాంతాల పునరుద్ధరణ, తగిన జాతులు మరియు తగిన ప్రదేశాలను గుర్తించి సామర్థ్యాన్ని అంచనా వేయుట.
8. పరిశోధన మరియు పర్యవేక్షణ అవసరాలను గుర్తించి భవిష్యత్తులోని పరిశోధన మరియు పర్యవేక్షణ కోసం వ్యూహాన్ని అభివృద్ధి చేయుట.
9. ప్రాజెక్టు అమలు కొరకు వ్యూహాలను రచించుట, విధానాలను అభివృద్ధి చేయుట మరియు కార్యకలాపాల యోచన చేయుట.

# గోదావరి బేసిన్ మరియు నదీ వ్యవస్థలు

- పొడవు – 1465.0 కి.మీ.
- బేసిన్ విస్తీర్ణము – 3,02,065.10 చదరపు కి.మీ.
- వ్యాపించిన ప్రాంతము – 7 రాష్ట్రాలు 1 కేంద్ర పాలిత ప్రాంతము
- సగటు నీటి వనరుల సామర్థ్యం (MCM) – 1,10,540
- వినియోగించదగిన ఉపరితల నీటి వనరు (MCM) – 76,300






(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

# రాష్ట్రాల వారీగా బేసిన్ ప్రాంతము

గోదావరి బేసిన్ ఏడు రాష్ట్రాలు మరియు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో విస్తరించబడి యున్నది. ఈ రాష్ట్రాలలోని బేసిన్ ప్రాంత విస్తీరణం ఈ క్రింద ఇవ్వబడినది.

| క్రమ సంఖ్య | రాష్ట్రము పేరు | బేసిన్ విస్తీర్ణము (చదరపు కి.మీ.) | గోదావరి బేసిన్ లోని శాతము(%) | బేసిన్ ప్రాంతములోనీ ఆదాయపు జిల్లాలు |
|---|---|---|---|---|
| 1 | మహారాష్ట్ర | 147320.65 | 48.77 | 21 |
| 2 | అవిభక్త ఆంధ్రప్రదేశ్ | 71797.49 | 23.77 | 28 |
| 3 | ఛత్తీస ఘడ్ | 37463.28 | 12.4 | 10 |
| 4 | మధ్యప్రదేశ్ | 23767.44 | 7.87 | 05 |
| 5 | ఒడిషా | 17213.97 | 5.7 | 05 |
| 6 | కర్ణాటక | 4469.3 | 1.48 | 02 |
| 7 | పుదుచ్చేరి | 36.94 | 0.01 | 01 |




(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

## భూ వినియోగం మరియు భూమునుకు (కవర్)

భూ వినియోగం మరియు భూమి మునకు అంచనా ప్రకారం బేసిన్లో 59.57% వ్యవసాయము, 29.78% అటవీ ప్రాంతము ఆవరించి వున్నవి. మిగతా ప్రాంత భూవినియోగము నందు నిర్మిత భూమి 1.66%, పచ్చిక మైదానములు 1.13%, బంజర భూమి 5.36% మరియు నీటి నిల్వ ప్రదేశాలు 3.60% గా వున్నవి.




(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

## ఎత్తు ప్రాంతము

గోదావరి బేసిన్ యొక్క ఎత్తు సగటు సముద్ర మట్టం నుండి 1500 మీ వరకు మారుతూ యుండును. ఈ ప్రాంతం యొక్క ప్రధాన భూభాగం 500–750 మీటర్ల ఎత్తులో యుండును.




(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

## సగటు వార్షిక వర్షపాతం

గోదావరి బేసిన్లో వార్షిక వర్షపాతం 755 నుండి 1531 మిల్లీ మీటర్ల వరకు ఉండును. బేసిన్లో సగటు వార్షిక వర్షపాతం 1096.2 మి.మీ. జూన్ నుండి సెప్టెంబర్ వరకు వచ్చే నైరుతీ ఋతుపవనాలే వర్షానికి ప్రధాన మూలాధారాలు.



| Symbol | Rainfall (mm) | Area (Sq. km) | % of Total Area |
|---|---|---|---|
| | 400-600 | 5702.88 | 1.82 |
| | 600-800 | 42435.92 | 13.57 |
| | 800-1000 | 73644.91 | 23.54 |
| | 1000-1200 | 77591.89 | 24.80 |
| | 1200-1400 | 75738.47 | 24.21 |
| | 1400-1600 | 32310.26 | 10.34 |
| | 1600-2000 | 5270.48 | 1.68 |
| | 2000-2500 | 117.19 | 0.04 |

(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

# వ్యవసాయ-వాతావరణ ప్రాంతాలు & వ్యవసాయ-పర్యావరణ ప్రాంతాలు

వ్యవసాయ-వాతావరణ ప్రాంతాల వర్గీకరణ ప్రకారం (ప్రణాళికా సంఘం 1989) గోదావరి బేసిన్ 1. సెంట్రల్ పీఠభూమి మరియు కొండల ప్రాంతం, 2. పశ్చిమ పీఠభూమి మరియు కొండల ప్రాంతం,




3. తూర్పు పీఠభూమి మరియు కొండల ప్రాంతం, 4. దక్షిణ పీఠభూమి మరియు కొండల ప్రాంతం, 5. తూర్పు తీర మైదానాలు మరియు కొండల ప్రాంతం అనబడే ఐదు ప్రాంతాలుగా విభజించారు. ఇంక, నేల రూపాలు, మట్టి రకాలు, మట్టి పరిస్థితుల ఆధారంగా బేసిన్ ఆరు ప్రాంతాలుగా విభజించబడినవి. అవేమనగా 1. ఎరుపు మరియు నలుపు నేలల వేడి ఉప చెమ్మ (సబ్‌హ్యూమిడ్) పర్యావరణ ప్రాంతం, 2. వేడి ఎరుపు మరియు పసుపు నేలల ఉప చెమ్మ పర్యావరణ ప్రాంతము (ఎకోరిజియన్), 3. ఎరుపు మరియు బొంతరాళ్ళ (లేటరిటిక్) వేడి ఉప చెమ్మ పర్యావరణ ప్రాంతము, 4. నిస్సార మరియు మధ్యస్థ నల్ల నేలల వేడి ఉప చెమ్మ పర్యావరణ ప్రాంతము, 5. ఎరుపు మరియు నల్ల నేలల వేడి ఉప-శుష్క పర్యావరణ ప్రాంతం, 6. తీర ప్రాంత ఒండ్రు చేరిక నేలల తోటి వేడి ఉప తేమ ప్రాంతము నుండి ఉప-శుష్క పర్యావరణ ప్రాంతములు.




(మూలం - జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

# గోదావరి ఉపబేసిన్ లు

గోదావరి బేసిన్ 8 ఉపబేసిన్లుగా విభజించబడినది. వీటిలో ప్రతి ఒక్కటి ఒక ప్రత్యేక ఉపనది వ్యవస్థను సూచిస్తుంది. అవి ఏవనగా 1. గోదావరి దిగువ ఉప బేసిన్, 2. గోదావరి మధ్య ఉప బేసిన్, 3. గోదావరి ఎగువ ఉప బేసిన్, 4. ఇంద్రావతి ఉప బేసిన్, 5. మంజీరా ఉప బేసిన్, 6. ప్రాణహిత మరియు ఇతర ఉప బేసిన్, 7. వార్ధా ఉపబేసిన్, 8. వైన్ గంగా ఉప బేసిన్. ఉపబేసిన్ వారీగా వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

# 1. గోదావరి దిగువ ఉప బేసిన్

ఈ ఉప-బేసిన్లో శబరి ప్రధాన ఉపనది (పొడవు - 179.9 కి.మీ.), ఇది ఎడమ ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. ఉప-బేసిన్ యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 44492.9 | 28 | 9 | 30 | 7523 | 67 | 19 |

(మూలం - జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ | కునవరం, తూర్పు గోదావరి | 25 మీ | 418 కి.మీ. | 20,427 చ.కిమీ. |

# 2. గోదావరి మధ్య ఉప బేసిన్

ఈ ఉప-బేసిన్లో పూర్ణ ప్రధాన ఉపనది (పొడవు - 179.9 కి.మీ.), ఇది ఎడమ ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. ఉప-బేసిన్ యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 36290.5 | 186 | 16 | 178 | 4634 | 56 | 13 |

(మూలం - జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| మధ్యప్రదేశ్, మహారాష్ట్ర | జంబుల్‌బెట్, పర్భాని, మరాఠ్వాడ | 358 మీ | 373 కి.మీ. | 15,579 చ.కిమీ. |

## 3. గోదావరి ఎగువ ఉప బేసిన్

ఈ ఉప-బేసిన్లో ప్రవర ప్రధాన ఉపనది (పొడవు – 198.8 కి.మీ.), ఇది కుడి ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. దీని యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 21443.2 | 114 | 5 | 108 | 2909 | 33 | 8 |

(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| మహారాష్ట్ర | ప్రవర సంగం, నెవాసా, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర | 463 మీ | 208 కి.మీ. | 6,537 చ.కిమీ. |

## 4. ఇంద్రావతి ఉప బేసిన్

ఈ ఉప-బేసిన్లో ఇంద్రావతి ప్రధాన ఉపనది (పొడవు – 558.9 కి.మీ.), ఇది ఎడమ ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. దీని యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 38306.1 | 21 | 0 | 15 | 15728 | 60 | 11 |

(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్,మహారాష్ట్ర | సోమనూర్ సంగం, సిరోంచా, గడ్చిరోలి | 82 మీ | 535 కి.మీ. | 41,655 చ.కిమీ. |

# 5. మంజీర ఉప బేసిన్

ఈ ఉప–బేసిన్లో మంజీర ప్రధాన ఉపనది (పొడవు – 724.5 కి.మీ.), ఇది కుడి ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. దీని యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 29472.9 | 128 | 2 | 118 | 4088 | 44 | 6 |

(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ | కందకుర్తి, రెంజల్, నిజామాబాద్ | 115 మీ | 225 కి.మీ. | 13,106 చ.కిమీ. |

# 6. ప్రాణహిత మరియు ఇతర నదుల ఉప బేసిన్

ఈ ఉప–బేసిన్లో ప్రాణహిత ప్రధాన ఉపనది (పొడవు – 111.0 కి.మీ.), ఇది కుడి ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. ఈ ఉప బేసిన్ యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 36119.6 | 59 | 3 | 55 | 5081 | 57 | 7 |

(మూలం – జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| మహారాష్ట్ర, తెలంగాణ | కాళేశ్వరం, మహాదేవ్‌పూర్, కరీంనగర్ | 99 మీ | 111 కి.మీ. | 1,09,078 చ.కిమీ. |

## 7. వార్ధా ఉప బేసిన్

ఈ ఉప-బేసిన్లో వార్ధా ప్రధాన ఉపనది (పొడవు - 538.0 కి.మీ.), ఇది ఎడమ ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. ఉప-బేసిన్ యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 46242.1 | 236 | 7 | 220 | 4099 | 69 | 11 |

(మూలం - జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ | --- | --- | 538 కి.మీ. | --- |

## 8. వెయిన్ గంగా ఉప బేసిన్

ఈ ఉప-బేసిన్లో వెయిన్ గంగా ప్రధాన ఉపనది (పొడవు - 634.4 కి.మీ.), ఇది ఎడమ ఒడ్డు నుండి గోదావరిలో కలుస్తుంది. ఉప-బేసిన్ యొక్క మొత్తం వైశాల్యం మరియు ఇతర జల సంబంధ గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.




| విస్తీర్ణం (చ.కి.మీ) | ఆనకట్టల సంఖ్య | బ్యారేజీల సంఖ్య | జలాశయాల సంఖ్య | నీటి వనరుల ఉపరితలం | వాటర్ షెడ్ల సంఖ్య | HO స్టేషన్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 49695.4 | 149 | 5 | 145 | 17816 | 80 | 13 |

(మూలం - జల వనరుల మంత్రిత్వ శాఖ 2014)

| రాష్ట్రము | సంగమ స్థానం | సంగమ ఎత్తు | పొడవు | ఉపబేసిన్ ప్రాంతం |
|---|---|---|---|---|
| మధ్యప్రదేశ్, మహారాష్ట్ర | అదిలాబాద్, గాడ్చిరోలి | 146 మీ | 569 కి.మీ. | 43,658 చ.కిమీ. |

# విధానం

గోదావరి నది పునరుజ్జీవనం పై వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక సిద్ధం చేయడానికి భాగస్వామ్యుల సంప్రదింపుల విధానాన్ని అనుసరించాలని ప్రతిపాదించబడింది. అనుసరించాల్సిన విధానం యొక్క విస్తృత అవలోకనం క్రింద ఇవ్వబడినది.

**Phase – I (2019-20) (Preparatory phase)**

## ప్రాజెక్ట్ ను మొదలు పెట్టటం

- IFB ప్రాజెక్ట్ బృందమును గుర్తించుట
- IFB ప్రాజెక్ట్ బృందం యొక్క ఆరంభ శిక్షణ
- ప్రస్తుత సాహిత్యం యొక్క సమీక్ష, నది ప్రాంతము మరియు దాని పర్యావరణ జ్ఞానము యొక్క స్థితి
- జ్ఞాన అంతరాలను గుర్తించుట మరియు అటవీ కార్యకలాపాల పరిధిని గుర్తించుట
- విషయ పరిజ్ఞాన నిపుణులతో సంప్రదింపులు
- రాష్ట్ర నోడల్ అధికారుల గుర్తింపు

## నోడల్ అధికారులతో ప్రేరేప (కికాఫ్) సమావేశం

- ప్రాజెక్ట్ ప్రాంతం మరియు విధానం గురించి నిర్ణయించడానికి మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఒడిశా, కర్ణాటక మరియు పుదుచ్చేరి రాష్ట్ర నోడల్ అధికారులతో ఐఎఫ్‌బి, హైదరాబాద్‌లో మేధోమధన సమావేశం నిర్వహించుట.
- గోదావరి కోసం అటవీ అభివృద్ధి కార్యక్రమాల (చికిత్స) అమలు ప్రణాళికను అభివృద్ధి చేయడానికి వాటాదారులు / విద్యావేత్తలు / నిపుణులు / ఇతర సంస్థల గుర్తింపు.

## వెబ్ బేజీ మరియు డేటాబేస్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి

## భౌగోళిక సమాచార వ్యవస్థ విశ్లేషణలో రిమోట్ సెన్సింగ్‌ను వర్తింపచేయుట

- ఏజెన్సీ / విక్రేత యొక్క గుర్తింపు
- GIS పొరల సేకరణ
- నది ఒడ్డుల వర్ణన
- ప్రాజెక్ట్ ప్రాంతం యొక్క వర్ణన (ప్రధాన నది మరియు ప్రధాన ఉపనదుల వెంట తటస్థ ప్రాంతము, పరీవాహక ప్రాంతములు)
- చికిత్స కోసం స్థలముల ప్రాధాన్యీకరణ మరియు గుర్తింపు

## వాటాదారుల సంప్రదింపుల సమావేశాలు

- విధానం మరియు ప్రాంత నిర్దిష్ట వ్యూహాలు, చికిత్స కోసం నమూనాలు మొదలైన వాటిపై ఏకాభిప్రాయాన్ని సాధించటానికి వాటాదారులతో రాష్ట్రస్థాయి సంప్రదింపుల సమావేశాలు.
- అటవీ పునరుజ్జీవ కార్యక్రమాల హేతు వివిధ వాటాదారులచే పెళుసు భూములు, క్షీణించిన, కోతకు గురవుతున్న స్థలాల గుర్తింపు.
- వివిధ గోచర ప్రదేశాలల్లో అమలు చేయవలసిన వివిధ చికిత్సా నమూనాల కోసం రాష్ట్రాల వారీగా ఖర్చు, నిబంధనల అభివృద్ధి.
- రాష్ట్రాలవారీగా / మండలాల వారీగా / జిల్లా వారీగా అంచనాల అభివృద్ధి.

## ముసాయిదా వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీ

- భాగస్వామ్యులతో చర్చల మూల ప్రతిస్పందన ఆధారంగా అటవీ శాఖలు మరియు ఇతర సంస్థలు చేపట్ట వలసిన వివరణాత్మక కార్యకలాపాలు, తోటల నమూనాలు, మన్ను మరియు తేమ సంరక్షణ పనులు చేపట్ట వలసిన పనుల అంచనాలతో ముసాయిదా వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీ.

## వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక యొక్క తుదీకరణ

- వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (DPR) ను ఖరారు చేయడానికి రాష్ట్ర నోడల్ అధికారులతో మరియు వివిధ అమలుపరచు సంస్థలతో సంప్రదింపులు చేయుట.

- ఐసిఎఫ్ఆర్ఇ కి జాతీయ స్థాయి సంప్రదింపుల నిమిత్తం వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికను సమర్పించుట

**Phase-II (2020-2025) (Implementation phase)**

## అమలు దశ